✶ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : 17-108, Sanjay Gandhi Colony,
Hanumanthavaka Junction,
opp.L.V.Prasad Eye institute, Visakhapatnam - 40

Postal Regd. No. VSP-142/07-09
RNI APTEL /2006/17980

# క్రైస్తవనాడు

**ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక**

విశాఖపట్నం సంపుటి : 2 సంచిక : 8 ఎడిటర్ : **వై. కనకరాజు** 2007 డిసెంబర్ 1-15 పేజీలు : 8 వెల : రూ. 5/-

**✶రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.**

**✶ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.**




## ప్రభువైన యేసుక్రీస్తును దేవుని ముద్దుబిడ్డగా వర్ణిస్తూ...

ఆనాడు జరిగిన మరియొక సంఘటన......

**✶ఆదినములలో సర్వలోకమునకు ప్రజాసంఖ్య వ్రాయవలెనని కైసరౌగుస్తు వలన ఆజ్ఞ ఆయెను.... జరిగిన మొదటి ప్రజాసంఖ్య.**

ఆనాటి జనాభా లెక్కలు ఎంతో సత్యమైనవని చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు. జనాభా లెక్కలన్నవి ఏనాటినుండో కలవని బైబిలు చేప్తూ చరిత్ర ప్రకటిస్తుంది. ఈ విధంగానేనా బైబిలును నమ్మాలి. ఆలోచిస్తే అటువంటివెన్నో సంగతులు మనప్రభువైన యేసుక్రీస్తు దేవుని ముద్దు బిడ్డగా లోకాన జన్మించునపుడు జరిగినట్లు కనబడ్తాయి. వాటిని చూద్దాం.....

**✶ఆదేశములో కొందరు గొర్రెల కాపరులు పొలములో ఉండి రాత్రివేళ తమ మందను కాచుకొనుచుండగా ...... దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీకు పుట్టియున్నాడు; ఈయన ప్రభువైన క్రీస్తు.**

పై లేఖనం ఆయనను క్రీస్తుగా అనగా అభిషిక్తునిగా తెలియజేస్తుంది. ఆయన పుట్టిన తోడనే అభిషేకించబడినవారు. దేవుని కార్యాలు సంపూర్ణంగా నెరవేర్చుటకు దేవునిచే అభిషేకించబడి దైవ కుమారునిగా ఈలోకానికి వచ్చినారన్న సత్యాన్ని తెలియజేస్తుంది. ఈ విషయం లూకా సువార్త రెండవ అధ్యాయం 8మరియు11 "వచనాల్లో చూస్తాం. దేవుని ముద్దుబిడ్డను గూర్చి పరలోక సైన్యము...

**✶సర్వోన్నతమైన స్థలములో దేవునికి మహిమయు ఆయన కిష్టులైన మనుష్యులకు భూమిమీద సమాధానమును కలుగుగాక అని దేవుని స్తోత్రము చేయుచుండెను.**

దేవునిదూతతో సహా పరలోక సైన్యమంతయు లోకానికి పైవాక్య భావాన్ని సంతోషంతో తెలియజేసారు. ఆయనవల్లే ఆయనకిష్టులైన మనుష్యులకు భూమిమీద సమాధానము కలుగుతుందని ప్రకటించబడింది. ఆనాడు అటువంటి వాగ్దానం పొంది నేడు ఆయన వారుగా పిలువబడుతున్న క్రైస్తవులెందరో భూమిపై సమాధానంగా జీవిస్తున్నారు. ప్రభువైన యేసుక్రీస్తును గూర్చియు ఆయనవలన మానవులకు కలుగు "రక్షణ" గూర్చియు ప్రకటిస్తున్నారు. ఆయనను నమ్మి అనుసరించువారికి సమాధానమును

2లో...

**కె.ఎ.పాల్ పార్టీ ప్రజాశాంతి** 2లో...





**'చిరు' రాజకీయం!** 6లో...

**లోకోక్తులు** లోపలి పేజీల్లో...

**సమాచారం టూకీగా...** లోపలి పేజీల్లో...

**దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం** 3లో...

**మనం దైవజనులమే!** చాకిరేవు 5లో...

**లార్డ్ సర్వెంట్సా..? ల్యాండ్‌లార్డ్సా..?** మినిస్ట్రీలు 7లో...


**యుపిఎఫ్‌డబ్ల్యుఎ** 8లో...

# క్రైస్తవ ఆస్తుల పరిరక్షణకు చట్టం!

**క్రైస్తవనాడు ప్రతినిధి, హైదరాబాద్:** క్రైస్తవ ఆస్తుల పరిరక్షణ కొరకు శాసన సభాసంఘ నివేదికను బట్టి చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వ ఆలోచన. నివేదికను సంఘం సమర్పించింది. ముస్లింలకు 1995లో వక్ఫ్‌చట్టం, హిందూ రిలిజియస్‌కు సంబంధించి 1987 ఒక చట్టం ఉన్నాయి. క్రైస్తవ ఆస్తులను గూర్చి ఏ చట్టము లేని కారణాన క్రైస్తవ వర్గాలనుండి వచ్చిన వత్తిడిని బట్టియే చట్టం చేయుటకు సంకల్పించామని ప్రభుత్వం చెబుతుంది. దీనికోసం క్రైస్తవ నాయకులు, న్యాయవాదులు, ఎన్జీవోలు, మేధావి వర్గాన్ని, బిషప్‌ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని, తద్వారా వారి సమస్యలు తెలుస్తాయని అభిప్రాయపడింది. అందుకోసమే మైనారిటీ సంక్షేమశాఖ సదస్సులను ఏర్పాటుచేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించింది.

చూడాలి మరి ఈ చట్టం ఎంతవరకూ క్రైస్తవ ఆస్తులను పరిరక్షించి క్రైస్తవులకు సహకారిగా ఉంటుందో. దీని విషయమై ఇప్పటికే క్రైస్తవనాయకుల్లో కలకలం రేగినట్లు వినికిడి.

# ప్రెస్ అకాడమీ, మీడియా అకాడమీగా మార్పు



*సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రెస్ అకాడమీ చైర్మన్ అమర్*

## ఎ.పి.ప్రెస్ అకాడమీ చైర్మన్ అమర్

*క్రైస్తవనాడు ప్రతినిధి, విశాఖపట్నం : కర్నాటకలో మార్పుచేసిన విధంగా త్వరలోనే ప్రెస్ అకాడమీని మీడియా అకాడమీగా మార్పుచేస్తామని ఎపి ప్రెస్ అకాడమీ చైర్మన్ దేవులపల్లి అమర్ చెప్పారు. డాబాగార్డెన్స్, విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిఇగా పాల్గొన్నారు. జర్నలిస్టుల సమస్యలపై చర్చించేటందుకు డిశంబర్ నెలలో రెండురోజుల పాటు హైదరాబాద్‌లో మహాసభ నిర్వహించ నున్నట్లు ఆయన వెల్లడించారు. చిన్నపత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి, పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతామని ఆయన చెప్పారు.*


*మిగతా 6లో...*


# రూ. 1600 కోట్లతో గ్రేటర్ బడ్జెట్

*క్రైస్తవనాడు ప్రతినిధి, విశాఖపట్నం : గ్రేటర్‌విశాఖ బడ్జెట్ రూ. 1600 కోట్లతో రూపొందించడానికి అధికారులు కృషిచేస్తున్నారు. గత సంవత్సరం ఆశించిన మేరకు అమలు జరగకపోయినా, యదాతథంగా నూతన బడ్జెట్‌కు సన్నాహాలు ప్రారంభించారు. జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పట్టణాభివృద్ధి పథకం దృష్టిలో పెట్టుకొని రూ. 450 కోట్లు అదనంగా జతపరిచినట్లు తెలుస్తోంది. సాధారణ అమలులో పట్టణ ప్రణాళిక, నీటి సరఫరా, రెవెన్యూశాఖల నుండి ఆశించిన విధంగా అమలు కాకపోవడంతో అధికారులు కొత్తదారులు వదుకుతున్నారు. ఈ ఏడాది ప్రతి విభాగానికి*

*మిగతా 6లో...*



















ఈ మెయిల్ లాటరీల మోసం - జర జాగ్రత్త!

7లో

**✶ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం**




*(మొదటి పేజీ తరువాయి...)*

ఇవ్వగలుగు తున్నారంటే కారణం ఆయన సమాధాన కర్తయగు అధిపతి. అని యేసు పుట్టుకకు సుమారు 750 సం॥లకు పూర్వమే దేవుడు ప్రవక్తయైన యెషయా ద్వారా లోకానికి తెలియజేసారు. పుట్టిన తర్వాత తనదూతనంపి ప్రత్యక్షపరిచింది ఆయనే లోకానికి సమాధానము ఇవ్వగలరని. యేసు జన్మించిన ఎనిమిదవ రోజునే భూమిపై సమాధానం పొందిన తొలిమానవుడు సుమెయోను. ఆనాటినుండి మొదలైన సమాధానమిచ్చు క్రియ నేటివరకే కాదుగాని యుగాంతం వరకు అప్రతిహతంగా కొనసాగుతుందని క్రైస్తవులు పమ్ముతు ప్రకటిస్తున్నారు.

**★యెరూషలేమునందు సుమెయోనను ఒక మనుష్యుడుండెను. అతడు నీతిమంతుడును భక్తిపరుడునైయుండి ఇశ్రాయేలు యొక్క ఆదరణ కొరకు కనిపెట్టువాడు. పరిశుద్ధాత్మ అతనిమీద ఉండెను. అతడు "ప్రభువుయొక్క క్రీస్తుని" చూడక మునుపు మరణము పొందడని అతనికి పరిశుద్ధాత్మ చేత బయలుపరచబడి యుండెను; ఆత్మవశుడై అతడు దేవాలయములోకి వచ్చెను.. తల్లిదండ్రులు శిశువైన యేసును దేవాలయములోకి తీసికొని వచ్చినపుడు అతడు తన చేతులలో ఆయనను ఎత్తికొని దేవుని స్తుతించుచు ఇట్లనెను- నాథా యిప్పుడు నీమాట చొప్పున "సమాధానముతో" నీ దాసుని పోనిచ్చుచున్నావు.**

శిశువైన యేసు లోకాన అవతరించుటకు గల కారణం సుమెయోనను ఆ మనుష్యునిచే దేవుడు బయల్పరచారు. ఆ కారణమేమిటో కూడా చూద్దాం.

**★అన్యజనులకు నిన్ను (దేవునిని) బయలుపరుచుటకు "వెలుగుగాను" నీ ప్రజలైన ఇశ్రాయేలుకు "మహిమగాను" నీవు సకల ప్రజలయెదుట సిద్ధపరచిన నీ రక్షణ నేను కన్నులార చూచితిని.**

ప్రభువైన యేసుక్రీస్తు విషయంలో ఆనాడు వ్రాయబడిన ఆ లేఖనం ఎంతగా నెరవేరిందో నేడు "మనకన్నులకును" సుస్పష్టంగా కనబడుతుంది. లేఖనం ప్రకారం నేడు ఎందరో దుర్మార్గులు, ఫ్యాక్షనిస్టులు, హంతకులు, అనేక రకాల నేరగాళ్ళు మరియు కష్టాలు, కన్నీళ్ళతో బ్రతికిన వాళ్ళెందరో ప్రభువైన యేసుక్రీస్తుని నమ్మి, ఆయన మార్గాన్ని అనుసరిస్తూ లోకాన శాంతికాముకులుగాను, ఆయనిచ్చు సమాధానంతోను జీవిస్తున్నట్లు కనబడనిదెవ్వరికి? ఆలోచించండి!

మానవ మనసుల్ని అత్యధికంగా ప్రభావితం చేసి తనవైపు మరల్చుకొన్న మహావ్యక్తి, దేవుని శక్తి యేసుక్రీస్తు. ఈ విషయాన్నే క్రైస్తవులు లోకానికి సువార్తగా తెలియజేస్తుంటారు.

ఆ రక్షణ సువార్త విన్నవారనేకులు క్రీస్తువారుగా మారుతున్నారు. తమ బ్రతుకులను చక్కదిద్దుకొనుటకు తమ హృదయాలను క్రీస్తుకు అంకితం చేస్తున్నారు. తమ మనస్సులను మార్చి సంతోష సమాధానాలను అనుగ్రహించిన యేసుక్రీస్తును ఆనందంతో మరి ఘనంగా ప్రకటిస్తున్నారు. అనేకులను ఆలోచింపజేస్తున్నారు.

**లోకోక్తులు :**
- ❁ **సోమరులకు అడవిలో కూడా కలప దొరకదు.**
- ❁ **మితిమీరిన ఆశలకు పోయేవాడుఎక్కువగా మోసాలకు గురిఅవుతాడు. - అరిస్టాటిల్**
- ❁ **పానకంలో మునిగిన గరిటెకు తీపి తెలియనట్లే జ్ఞానుల మధ్య వున్న మూర్ఖుడు ఏమీ నేర్చుకోడు**

# పరిశుద్ధాత్మ పూర్ణురైన స్త్రీలు

**(గత సంచిక తరువాయి...)**

**- సిస్టర్ సరోజిని దేవదాస్**

వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా లేక సంఘం వరంగా వున్న లోటులన్నీ సరిచేయబడాలంటే లేక దైవ ప్రత్యక్షతను పొందుకోవాలన్నా లేక ఆయన సన్నిధిలో నుండి వాగ్దానములు పొందుకోవాలన్నా ఆయన బలి పీఠము యొద్ద కనిపెట్టు కొని వుండాలి. ధూపము వేయుట అనగా ప్రార్థన చేయుట. (కీర్తనలు...) ప్రార్థించు వారు మాత్రమే అంతటి గొప్ప అనుభూతిని పొందుకో గలుగుతారు. భార్య గొడ్రాలుగా వుంది, వారసులు లేరు, అది ఎంతో మనోవేదను కలుగజేసింది.

అందుకే ప్రభువు దూత - జెకర్యా భయపడకుము నీ ప్రార్థన వినబడినది, నీ భార్యయైన ఎలీసబెతునీకు కుమారుని కనును, అతనికి యోహాను అను పేరు పెట్టుదువు. అని చెప్పడం చూస్తున్నాము. ప్రజలందరికి కొరకు మాత్రమే కాదు, తన ఇంటితో వున్న లోటు నరిచేసి ఆనందమును కలుగజేయమని తన ఇంటిలో బుల్లి బుల్లి అడుగులతో నడిచే కుమారుడు కావాలని తన భార్య ముఖములో చిరునవ్వు చూడాలని ఆశించిన జెకర్యాలో దూత ఒక దీనదాసుని చూస్తున్నట్లే విూ.... ప్రతి సేవకుడు అటువంటి విధంగా ప్రార్థించినట్లయితే ప్రత్యక్షతలు కలుగవా? ప్రార్థనలు వినబడవా? వాగ్దానములు పొందుకోమా? అటువంటి కృప దేవుని సేవకులందరికి దేవుడను గ్రహించును గాక!

అందుకే ఎలీస బెతు చెబుతున్నది. మనుష్యులలో నాకుండిన అవమానమును తీసివేయుటకు నన్ను కటాక్షించిన దినములలో ప్రభువు ఈలాగున చేసెనను కొన్నది. ఆమెకున్న అవమానము తీసి వేయబడింది, గొప్ప ఆనందం వారి హృదయాలలో పెల్లుబికింది. తల్లికి మాతృత్వం ఒక దివ్యానుభూతి . ఆ



అనుభూతిని వర్ణించుటకు భాష లేదు. అందులోను వృద్ధాప్యంలో ఋతుక్రమములు ఆగిపోయిన తరువాత, గర్భం మృతతుల్యమైపోయిన తరువాత నీవు గర్భవతివి అని తెలుసుకున్నప్పుడు ఆ స్త్రీ పొందే అనుభవం ఎంత అద్భుతమైనదో ఊహించుట అసాధ్యము. ముసలితనమందు తల్లికాబోతున్నందుకు ఎలీసబెతు పొందిన గొప్ప సంతోషమునకు దేవునికే మహిమ కలుగును గాక! అయిదు నెలలు ఇతరుల కంటబడకుండా దాక్కుంది. ఈ గొప్ప ఆశ్చర్య కార్యమును తన జీవితములో చేసిన ఆశ్చర్యకరుడైన దేవునిని ప్రజలందరు" స్తుతించాలని అందరికి ఆశ్చర్యాన్ని కలుగజేయాలని ఆమె రహస్యంగా ఉంచింది.

మరొక ఆరవనెలలో దేవుడు జరిగిస్తూ ఉన్నాడు. "ఆరవ నెలలో గబ్రియేలను ఊరిలో దావీదు వంశస్థుడైన యోసేపును ఒక పురుషునికి ప్రధానము చేయబడిన కన్యక యొద్దకు దేవుని చేత పంపబడెను. ఆ కన్యక పేరు మరియు ఆ దూత లోపలికి వచ్చి ఆమెను చూచి - దయా ప్రాప్తురాలా నీకు శుభము, ప్రభువు నీకు తోడై యున్నాడని చెప్పెను.

ఆమె ఆమాటకు బహుగా తొందరపడి- ఈ శుభవచన మేమిటో అని ఆలోచించు కొనుచుండగా దూత- మరియా, భయపడకుము దేవుని వలన నీవు కృప పొందితివి. ఇదిగో నీవు గర్భము ధరించి, కుమారుని కని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు. ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడన బడును. **(ఇంకావుంది)**

# కె.ఎ. పాల్ పార్టీ "ప్రజాశాంతి"



ప్రముఖ క్రైస్తవనాయకులు కె.ఎ.పాల్ తన పార్టీకి ప్రజాశాంతి అని నామకరణం చేసారు. పార్టీ అధ్యక్షులు ఆయనే. ఎన్నికల్లో పోటీ చేయరట! అధికార దాహంలేదట! ప్రజాహిత కార్యక్రమాల్ని ప్రభుత్వం అడ్డుకోవడం వల్లే తాను రాజకీయ ప్రవేశం చేసానన్నారు. కాపులు, దళితుల మద్ధతు తన పార్టీకి లభిస్తుందన్న ధీమా వ్యక్తపరచారు. ఎందుకంటే తనది కాపుకులమని, తన శ్రీమతిది దళిత కులమని చెప్పారు. ఎన్నికల సంఘంలో పార్టీపేరు నమోదు చేస్తానన్నారు. ప్రజలు తమ అభివృద్ధికి వారే కారకులు కావున వారి అభివృద్ధికి వారే ఓటు వేసుకోవాలన్నారు. ఆంధ్రా అంతటా ప్రతి నియోజకవర్గంలోను, ప్రతి జిల్లాలోను బహిరంగ సభలను నిర్వహిస్తానని చెప్పారు. తన పార్టీలో సమర్థులకు కొదువేమీ లేదన్నారు. కులమత వర్గ భేదాలు తమ పార్టీలో కానరావని చెప్పారు. రాజ్యాధికారంలో అందరికి సమభాగ ముంటుందన్నారు. చివరగా చెప్తూ తన సోదరున్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయిస్తోందని ఆరోపిస్తూ తన ప్రాణానికి ముప్పు ఉందని అన్నారు.

# స్వర్ణ చతుర్భుజి ఇకపై ఆరులైన్లు
## 2012కు పూర్తి చేయాలని లక్ష్యం

దేశ వ్యాప్తంగా అత్యద్భుతంగా నిర్మించబడ్డ నాలుగులైన్ల స్వర్ణ చతుర్భుజి ఇకపై ఆరులైన్లుగా మారబోతుంది. ఢిల్లీ-కోల్‌కత్తా-చెన్నై-ముంబాయిలను కలుపుతూ బిజెపి ప్రభుత్వం హయాంలో నిర్మించిన జాతీయ రహదారిని స్వర్ణ చతుర్భుజిగా పిలుస్తున్నాం. మన రాష్ట్రంలో 1024 కి.మీ. రహదారి ఈ ప్రాజెక్టులో ఆరులైన్లుగా మారబోతోంది. కి.మీ. అంచనా సుమారు 4కోట్లు. 4లైన్లగా నిర్మించుటకు అప్పట్లో 30,000 కోట్లు అయింది.



వాక్య అన్వేషకులకు శుభవార్త!!

సత్య సంస్థాపక సహవాసము వారి..

నూతన సంవత్సర క్యాలెండర్-2008

★ క్యాలెండర్‌లో ప్రతిమాట ఆశ్చర్యం
★ ఈ క్యాలెండర్ ద్వారా దేవుని సంకల్పమును అనగా సంఘములో దేవుడు చేయుచున్న పనిని తెలియజేయాలనే ఉద్దేశ్యముతో ముద్రించడమైనది
★ ఈ క్యాలెండర్ విశ్వాసులను దేవుని సంకల్పములో నడిపిస్తుంది.

ఆసక్తిగలవారు సంప్రదించండి:
పాస్టర్ వై.అంద్రెయ సత్యసంస్థాపక సహవాసము
డోర్ నెం. 36-98-32, కంచరపాలెం (కప్పరాడ),
విశాఖపట్నం- 530 008, సెల్ : 9948496093

# క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

| బ్లాక్ & వైట్‌లో | పూర్తిపేజీ | అరపేజీ | పావుపేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 3,500/- | 2,000/- |
| మధ్య పేజీల్లో | 5,000/- | 2,800/- | 1600/- |
| చివరి పేజీ | 8,000/- | 4,500/- | 2,500/- |

| కలర్‌లో | పూర్తిపేజీ | అరపేజీ | పావుపేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 8,000/- | 4,500/- |
| మధ్య పేజీల్లో | 8,000/- | 4,500/- | 2,500/- |
| చివరి పేజీ | 16,000/- | 9,000/- | 5,000/- |

వివరాలకు
సెల్ నెం.9346960601,9849134647 9393121588, 9866113513

మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి. 6 నెలలు లేక సంవత్సర కాంట్రాక్టుకు "ప్రత్యేక రిబేటుకై" ఎడిటర్‌ను సంప్రదించండి.

**క్రైస్తవనాడు పాత పేపర్లు మిస్సయిన వారికి అపూర్వ అవకాశం !**

మొదటిసంచిక 2006 ఆగస్టు 20 నుండి వచ్చిన మొదటి సంవత్సర 24 క్రైస్తవనాడు పేపర్లు A-4 సైజ్ జెరాక్స్ కాపీలు అందమైన 'స్పైరల్ బైండింగు'తో లభించును. కావలసినవారు సంప్రదించండి. పోస్టేజీతో కలిపి రూ.400/- మాత్రమే. ఎం.ఓ. చేసి పొందండి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

కమిషన్‌పై మార్కెటింగ్ చేయుటకు ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించండి.

సెల్: 9346960601,9849134647

**గమనిక**

★ గుర్తువున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :2 సంచిక :8 డిసెంబర్ 1-15, 2007

## విజ్ఞానం మేలు చేయాలి

**మా**నవుల్లో విజ్ఞానం పెరుగుతున్న కొలది దాన్ని అనేక వక్రమార్గాలకు వినియోగిస్తున్నట్లు నేడు స్పష్టంగా కనబడుతోంది. ప్రతిచోట వైట్‌కాలర్ నేరాలు బయల్పడుతున్నాయి. సైబర్ నేరాలకు అంతేలేదు. ప్రతిదినం మీడియాలో చూస్తూనేవుంటున్నాం. దీనికి అంతం లేదా అన్పిస్తుంది. ఎందుకిలా అవుతోందని విశ్లేషిస్తే నేరాలుచేయువారిలో పెంపకలోపం స్పష్టంగా మొదటికారణంగా కనబడుతోంది. తల్లిదండ్రుల బిజీజీవనమే వారినలా మారుస్తుందని అనుభవజ్ఞులు చెప్తూనేవున్నారు. తల్లిదండ్రులు నేటి యాంత్రిక జీవనంలో బిజీగా ఉండుట సమంజసమే కావచ్చు గాక! పిల్లలేం చేస్తున్నారని ఎల్లప్పుడు గమనించాలని మానసికవేత్తలు హెచ్చరిస్తున్నారు.

నేడు లోకాన ఎందరో విలాసవంత జీవితాలు గడుపుట మనం చూస్తున్నాం. వారిని చూసి కొందరు తమకంత స్తోమత లేకున్ననూ, వారిలా జీవించుటకు ప్రయాసపడుట కూడా ఒక కారణంగా మరికొందరు చెప్తున్నారు. హైక్లాస్ నేరగాళ్లు తమకున్న తెలివితేటలు చెడువైపు కాకుండా మంచివైపు ఉపయోగిస్తే దేశం ఎంతో పురోభివృద్ధి సాధించుటలో భాగస్వామ్యులవుతారు. మంచి వెంటనే ఫలితం ఇవ్వకపోవచ్చు గానీ, తుదకు అదియే ఘనకీర్తి తెస్తుంది. చెడు ఎప్పటికైనా ముప్పతిప్పలు పెడుతుందనేది బహిరంగ రహస్యమే. నేడు మనదేశంలో ఉన్నత చదువులకేం తక్కువ లేదు. ఎందరో మేథావులు వలస వెళ్లిపోతున్నారు. దేశంలో వున్న బడా వ్యాపారవేత్తలు ఇప్పుడు మన టాలెంట్‌పై దృష్టిసారించుట మంచి పరిణామమే!

నేటి యువత ఆధునికతతో పాటు ఎన్నో విధాలా సమాజసేవా కార్యక్రమాల్లోనూ పాల్గొనుట చూస్తున్నాము. తమకున్న విజ్ఞాన సంపద దేశావసరాలకు ఉపయోగించుటకు ఉత్సుకత చూపుతున్నారు. ఇది ఎన్నదగిన విషయం. విజ్ఞానంతో మానవ జీవితాలను ఛిద్రం చేయు ఆయుధాల్ని చేయుతరం ఇప్పటిది కాకూడదు. నేడున్న తరం దేశాభ్యుదయాలకు ఉపయోగకరంగా ఉండువాటిని సృష్టిస్తూ ఏదో ఒకవిధంగా ప్రజల దృష్టిలో కీర్తించబడుట అవశ్యం. పాలకులకు, వాణిజ్యవేత్తలకు ఇదే మంచి తరుణం! తెలివైనవారిని చక్కని మార్గాన నడిపిస్తూ విజయాలు సాధించి దేశాన్ని మొదటిస్థానంలో నిలుపుటకు.

వై.కె.

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

'క్రైస్తవనాడు'లో ప్రచురించిన బైబిలుకు సంబంధించి ఎటువంటి అంశాలపైనైనా మీకు సందేహాలుంటే మాకు ఉత్తరం వ్రాసి తగు వివరణ సంపూర్ణంగా పొందండి. మీ ఉత్తరాలు, దానికి మా ప్రత్యుత్తరం కూడా ఇదే శీర్షికలో మరెందరో ఎరుగునట్లు ప్రచురించబడతాయి. మీ అడ్రసు సంపూర్తిగా ఉండాలి. ఫోన్ నెంబర్ ఉంటే తప్పక ఇవ్వాలి.

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.

ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 9346960601,9849134647

**శ్లోకోక్తులు**

- నిన్నటి కంటే నేడు నీ వివేకం పెరగకపోతే నీ జీవితంలో ఓరోజు వ్యర్థమైపోయినట్లే!
- అనంతములైన రెండు కాలాల మధ్య తళుక్కున మెరిసే కాంతి కిరణమే జీవితం - కార్లయిల్

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

## భూమిని గూర్చి

దేవుని మాట... శాస్త్రజ్ఞుల మాట..

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.**

### బైబిల్ × సైన్స్ 20

భూమి మీద లాభం జరిగినా, నష్టం జరిగినా విపత్తులు వచ్చినా, నిర్మలంగా వున్నా దానికి కారణం మనిషే! ఎందుకంటే దేవుడు సృష్టిని సృష్టించినప్పుడు ఆరు దినాలు కష్టపడి ప్రకృతిని చేసి, దానిని మంచిగా వున్నట్లు చూశాడు గానీ మానవుని భూమి మీద నిర్మించిన (పుట్టిన) వెంటనే అంతవరకు పచ్చగా ఉండే భూమి మీద మానవుడు చేసిన తప్పువలన ముండ్లపొదలను, గచ్చపొదలు మొలిచాయి. దేవునిచే ఆనాడు శపించబడిన భూమి ఇప్పటివరకు ఎన్నో భూకంపాలకు విపత్తులకు గురవుతుంది. అసలు విపత్తులు మొదటి మానవుల దగ్గరే ప్రారంభంలోనే మొదలైనవని లేఖనాల ద్వారా గ్రహించగలం. ఇవన్నీ ఎందుకు వస్తున్నాయని లేఖనాల ద్వారానే తెలుసుకుందాం.

**✶ అప్పుడు భూమి కంపించి అదిరెను**
**పర్వతముల పునాదులు వణికెను**
**ఆయన కోపింపగా అవి కంపించెను**

దేవుడు తన భక్తుని ద్వారా పలికించిన మాటలివి. భూమి కంపిస్తుందని, పర్వతముల పునాదులు కదులుతాయని చెప్తున్నారు. ఇవన్నీ ఆయన (దేవుడు) కోపపడగా జరుగుతున్నాయని గ్రహించగలం. ఆయనకు ఎందుకు కోపం వస్తుంది? అని ఆలోచిస్తే...

**✶మీ దోషములు వాటి క్రమమును తప్పించెను, మీకు మేలు కలుగకుండుటకు మీ పాపములే కారణము.**

దేవునికి కోపం కలిగించడానికి కారణం మన పాపాలే! మనం చేసే దోషాల వల్ల ప్రకృతి యొక్క క్రమం తప్పిపోతుందని దేవుడు చెప్తున్నారు. ఎంత హెచ్చరించినా మానవుడు దేవునికి వ్యతిరేకంగా తప్పులుచేయడం మాత్రం మానలేదు. మనం మన సుఖం కోసం చూసుకుని ప్రకృతి నాశనానికి కారకులయ్యాము. ఎంతో అభివృద్ధి పేరిట కాలుష్యాన్ని తెచ్చి భూమి చుట్టూ దేవుడు ఏర్పరచిన ఓజోన్ పొరకు చిల్లులుపెడుతున్నాం. అందరూ కాలుష్యాన్ని తగ్గించండి అని నినాదాలు చేయడం తప్ప ప్రయోజనం లేదు. అందరూ చెప్పేవారిగానే కనబడుతున్నారే గానీ, ఆచరించేవారు ఎక్కడ?

జీవులు అంతరించిపోతున్నాయని ఆవేదన చెందుతారే గానీ, దానికి కారణం ఎవరూ ఆలోచించరు. గానీ దేవుడు దానికి కారణం తన దివ్యజ్ఞాన గ్రంథమైన బైబిలులో వ్రాయించారు.

**✶దేశములో నివసించువారి చెడుతనము వలన జంతువులును, పక్షులును సమసిపోవుచున్నవి.**

దీనికి కారణం మన చెడుతనమే అని దేవుడు చెప్తున్నారు. చాలా చోట్ల చాలామంది అనుకొనే మాట ఈ మధ్యం చాలా పక్షులు మన ఊరిలో కనబడుట లేదు అని అంటూండటం మనం సహజంగానే వింటుంటాం. ఆ ఊరలో చాలా రకాల పక్షులు కనబడకపోవడానికి కారణం వారి పాపాలు, వారి చెడుతనాలు. చివరకు ఆ ముప్పు ఆ ఊరిమీద పడుతుంటుంది. ఊరిలో వున్న వారందరికీ ఒకేరకమైన వ్యాధులు రావడం ఒకరి తరువాత ఒకరు చనిపోవడం తరువాత ఆ వ్యాధులు చిన్న పిల్లలకు కూడా వచ్చి నశించడం వంటివి మనం తరచూ వార్తలలోనూ, టీవీల్లోనూ చూస్తున్న సంగతే! వీటన్నింటికి కారణం వారు ప్రారంభంలో చేసిన చెడుకార్యాలే!

దేవుడు సూచన కూడా ఇస్తారు. అది చుట్టువక్కల వున్న జంతువులను బట్టి తెలియజేస్తారు. అప్పుడైనా గ్రహించి అంతవరకు చేసిన తప్పులు ఏవైనా ఉంటే అవి సరిచేసుకొని పద్ధతి మార్చుకుంటే దేవుడు ఊరుకుంటారు. మార్చుకోకపోతే చివరి గతి చావే! భూమిని అందున్న ప్రతి వస్తువును (మానవున్ని కూడా) సృష్టించిన దేవునికి వాటిని నాశనం చేయడం పెద్ద పనేమీ కాదు.

**✶ఆయనే భూమి మీద నానవము కలుగజేయువాడు**

వివరణ: వై.ఎల్.రవిరాజు

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## క్రిస్మస్ శుభాకాంక్షలతో....

## ముత్యాల సరాలు | యేసు జయంతి

క్రిస్‌మస్ పండుగను సంపన్నులు, సంపన్న దేశాలు పెద్ద ఎత్తున చేస్తూ వుంటారు. వాటిలో ఒకటి ఈస్టర్, గుడ్‌ఫ్రైడే, క్రొత్త సంవత్సరం ఇవన్నీ చిన్న చిన్న బేధాలతో క్రీస్తు పండుగను ఆనందంగా, ఉత్సాహంతో జరుపుకుంటారు.

ఈ పండుగల పుట్టుక, ఆచరించే విధానాలు రకరకాలుగా వుంటాయి. కొన్ని దేశాలలో అక్టోబరు, నవంబరులో కూడా క్రిస్‌మస్‌ను ఆచరిస్తారు. ఆచారం అనగానే, మనిషికి తాత్కాలికముగా సంతోషపడడం కావాలి. అందుకని క్రొత్త క్రొత్త పద్ధతులలో ప్రాచీనంగా వస్తున్న పండుగ వైభవాలు అమలులోనికి వస్తాయి. ఎంత చెప్పినా దీపావళి, రంజాన్, క్రిస్‌మస్ మారవు. మనుషులు మాననివ్వరు. అక్కడ డబ్బులు విపరీతముగా ఖర్చు పెడతారు. పోటీలు జరుపుతారు. ఇలా చేసినందువల్ల సమాజంలో పేదవారికి సహాయం దొరుకుతుంది. క్రిస్‌మస్ ఆచరింపబడే విధానాలు చూస్తే ఆశ్చర్యకరంగా వుంటాయి. పండుగకు అవసరమైన నీతి, నియమాలు అడుగున పడిపోతాయి. దాని చుట్టూర ఎన్నో పురాణ గాథలు వుంటాయి. వాటికి విలువనిస్తూ వారికి ఇష్టమైనట్టు మార్చుకుంటూ వుంటారు.

యుగయుగాలుగా క్రిస్మస్ జరుపుకోడానికి క్రైస్తవులు ఎన్నో సన్నాహాలు చేస్తూ వుంటారు. డబ్బులు లేనివారు కూడా ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆశిస్తారు. పేదలకు ఏదో ఒక రకంగా సహాయపడాలనేది ప్రపంచ దేశాలన్నిటిలో ప్రధాన లక్ష్యం.

మేము పంపించే ఉచిత పుస్తకములో కావలసిన వివరాలన్నీ దొరుకుతాయి. తెలుసుకోవాలి అని ఆశ వుంటే మాకు వ్రాయండి. ఉచితంగా పంపిస్తాం.

**నిరీక్షణ**

ఇదీ అడ్రసు
పోస్ట్‌బాక్స్ నెం.608, సీతమ్మధార, విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

విశాఖలో

## బ్రదర్ అనిల్‌కుమార్

# సేవకుల సదస్సు

**05-12-2007 సమయం ఉ॥10నుండి ఇందిరా ప్రియదర్శిని స్టేడియం**



**క్రైస్తవనాడు ప్రతినిధి, విశాఖపట్నం :**

జనవరిలో జరుగబోవు మీటింగుల కొరకు ఆయత్త పడుటకు ముందుగానే ఏర్పాటు చేయబడిందీ సేవకుల సదస్సు. విశాఖ పరిసర ప్రాంతాలందున్న అనేక కాపర్లను నిర్వాహకులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. తద్వారా జనవరిలో సభలు ఘనంగా జరుగునట్లు ప్రణాళిక రూపొందించబడినట్లు తెలుస్తుంది. సేవకుల సదస్సుకు అత్యధికులు హాజరయ్యారు. పోలీసుల పహరాకూడా ఆలాగుననే కన్పించింది. పోలీసులు కూడా అప్రమత్తంగానే ఉన్నారని తెలిసింది. ఎందుకంటే బ్రదర్ అనిల్‌కుమార్ రాష్ట్రముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి అల్లుడు కాబట్టి. ఆయన్నుగూర్చి ప్రచారంలో కూడా అనేకసార్లు ముఖ్యమంత్రి అల్లుడుగానే చేస్తుంటారు. సభాస్థలకి ఆయన ఒకింత ఆలస్యంగా వచ్చినను వచ్చిన వెంటనే ఆయన సమయాన్ని పోనియ్యక సద్వినియోగపర్చిన విధానం అందరూ ఆచరించదగినదే. ఆయన వచ్చునంతవరకు సభావేదిక పైనున్న క్రైస్తవ ప్రముఖుల్లో ఒకరైన రెవ.ఎమ్.ఎ.పాల్ ఇంగ్లీషులో ప్రసంగించారు. తెలుగులో అనువాదం సువార్తరాజు చేశారు. సభలో పి. యేసుపాదం, దేవదాన్, అర్జునరావు, స్టీవెన్‌పాల్, నక్కా కృపారావు తదితరులు వేదికనలంకరించారు. ప్రముఖులన్నవారు ఒకరి తరువాత ఒకరు తమ ప్రార్థనలు చేసారు. ఏసు పాదమైతే రానున్న దినాల్లో సేవ మరెంతో ఘనంగా జరుగుతుందని ఆవేశంతో పలికారు. స్టీఫెన్‌పాల్ అయితే అందరిని కుడిచెయ్యి పైకెత్తి ప్రార్థనలో ఏకీభవించమని చెప్తూ ఆయన ఎడమచేయి పైకెత్తి ప్రార్థించారు. నేటి దినాల్లో అందరూ అంతోఇంతో వాక్య పరిజ్ఞానమున్న వారిగానే కనబడుతున్నారు. బైబిలును పరిశోధిస్తున్నారు. ప్రతివారి కదలికలు



గమనిస్తూ బేరీజువేసుకొంటూ ప్రభువునందు బలపడుతున్నారు. ఇది ఘనులనుకుంటున్న వారెవరైనా గమనించవలసిన ప్రాముఖ్యమైన సంగతి. అందువల్ల స్టేజ్‌పై బోధకులన్నవారు ఎంతో జాగరూకత వహించాలనిపిస్తుంది. బ్రదర్ అనిల్‌కుమార్ ప్రసంగిస్తూ మొదట్లోనే కాపరులనుద్దేశించి మిమ్మల్ని అడగకూడదు కానీ అడుగక తప్పుటలేదు అనిఅంటూ బైబిలును సత్యగ్రంథమని మీలో ఎంతమంది నమ్ముతున్నారు? అని ప్రశ్నించారు. నేనుమాత్రం బైబిలునందున్నది పూర్తిగా నమ్ముతానని ఉద్వేగంగా చెప్పారు. నేను ఇక్కడకు నజరేయుడైన యేసునిమాత్రమే మహిమ పరచడానికి వచ్చానని చెప్పారు. అయిపోయిందేదో అయింది ఇకచాలు మనమెవరిమో తెలుపుటకే నేను వచ్చాను అని చెప్తూ పాతబ్రతుకులతో మనమెలా ఉన్నా ఇకపైనైనా క్రీస్తుని బలంగా ప్రకటించాలని హితవు చెప్పారు. అపుడే దేవునికి మహిమన్నారు. సేవకుల సదస్సుకు సాధారణంగా తాను రానని, అందునా మీటింగులకు ముందు అనలేరానని చెప్పారు. అయినను మీ విశాఖ వచ్చానంటే ఏదో బలమైన కారణం ప్రభువుకు ఉంటుందని నాకనిపిస్తుందని చెప్పారు. ఆలాగుననే రాబోవురోజుల్లో విశాఖలో బలంగా సేవచేయువారి పేర్లు ప్రకటిస్తానని చెప్పి కొందరిపేర్లు స్టేజిపై ఉన్నవారివి ప్రకటించారు. మీ పేర్లు చెప్పినంత మాత్రాన మీరు సేవచెయ్యరని అనుకోకండి అని హాజరైన కాపరులనుద్దేశించి చెప్పారు. లేఖనాలను వివరిస్తూ ఆయన మత్తయి 11:11 చదివి వివరించారు.

వివరణలో యోహాను కంటే గొప్పవాడు పుట్టలేదని చెప్పిన ప్రభువు మాటల్ని మనం గ్రహించాలి. పరలోకరాజ్యంలో అల్పుడు యోహాను కంటే గొప్పవాడు అన్నారు. ఇది ఎంతో ఆశ్చర్యంగా కనిపిస్తుంది.

యోహాను కంటే గొప్పవాడు పుట్టలేదని చెప్పిన యేసు పరలోకరాజ్యంలో అల్పుడు అతని కంటే గొప్పవాడన్నారు. ఇదెలా సాధ్యం అంటే యోహాను ప్రభువుకు మార్గం సిద్ధం చేయుటకు ఏర్పాటుచేయబడినవాడు. ప్రభువు మార్గాన్ని సరాళం చేయుటకు యోహానును ప్రభువు వాడుకొన్నారు. మనల్ని అనగా పరలోక రాజ్యంలో ఉన్నవారమైన మనల్ని ప్రభువు తన రాజ్య సువార్తను ప్రచురించుటకు వాడుకొన్నారు. ఇదెంతో ధన్యతగా ఆలోచిస్తే మనకు తెలుస్తుంది.



(ఇంకా వుంది)

# నీ క్రిస్మస్





రెవ.డా॥ఎం.ఎ.పాల్

మానవ చరిత్రలో "యేసుక్రీస్తు" యొక్క జననం ఒక ప్రత్యేకతను సంతరించుకొన్నది. జాతి, మతము, కులము, పేద, గొప్ప అనే బేధం అనేది లేకుండా అన్ని వర్గాల ప్రజలకు దేవుడు అనుగ్రహించిన ఒక వరం / కానుక యేసు క్రీస్తు. "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16) పతనమైపోయిన మానవుని యేసు క్రీస్తు ద్వారా విమోచించుటయే దేవుని యొక్క నిత్యసంకల్పమై యున్నది. దైవత్వము యొక్క మర్మమే యేసు క్రీస్తు యొక్క జననము. నిరాక్షేపంగా దైవభక్తిని గూర్చిన మర్మము గొప్పదై యున్నది; ఆయన సశరీరుడురుగా ప్రత్యక్షుడయ్యెను. ఆత్మ విషయమున నీతిపరుడని తీర్పునొందెను. దేవదూతలకు కనబడెను. రక్షకుడని జనములలో ప్రకటింపబడెను. లోకమందు నమ్మబడెను. ఆరోహణుడై తేజోమయుడయ్యెను" (1తిమోతి 3:16) "అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను; ఆయన స్త్రీయందు పుట్టి మనము దత్తపుత్రులము కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడినవారిని విమోచించుటకై ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను" (గలతీ 4:4). "జీవవాక్యమును గూర్చినది, ఆది నుండి ఏది యుండెనో మేమేది వింటిమో, కన్నులారా ఏది చూచితిమో, ఏది నిదానించి కనుగొంటిమో, మా చేతులు దేని తాకి చూచెనో, అది మీకు తెలియజేయుచున్నాము. ఆ జీవము ప్రత్యక్షమాయెను; తండ్రియొద్ద ఉండి మాకు ప్రత్యక్షమైన ఆ నిత్యజీవమును మేము చూచి, ఆ జీవమును గూర్చి సాక్ష్యమిచ్చుచు, దానిని మీకు తెలియపరచుచున్నాము. మాతోకూడ మీకును సహవాసము కలుగునట్లు మేము చూచిన దానిని, వినినదానిని మీకును తెలియజేయుచున్నాము. మన సహవాసమైతే తండ్రితో కూడను, ఆయన కుమారుడైన యేసు క్రీస్తుతో కూడను ఉన్నది" (1యోహాను1:1-3) "చిన్నపిల్లలారా, మీరు తండ్రిని ఎరిగి యున్నారు. గనుక మీకు వ్రాయుచున్నాను. తండ్రులారా మీరు ఆదినుండి యున్న వానిని ఎరిగియున్నారు గనుక మీకు వ్రాయుచున్నాను. యౌవనస్తులారా మీరు బలవంతులు. దేవుని వాక్యము నీయందు నిలుచుచున్నది, మీరు దుష్టుని జయించియున్నారు. కనుక మీకు రాయుచున్నాను" (1యోహాను 1:14). "క్రీస్తు యేసునకు కలిగిన ఈ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానునిగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని ఎచుకొనలేదు గాని, మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపము ధరించుకొని, తన్నుతానే రిక్తునిగా చేసుకొనెను" (ఫిలిప్పీ 2:5-7). మానవునికి ఇచ్చే కానుక కోసం దేవుని యొక్క ప్రణాళిక మానవ మేధస్సుకు అందనిది కదా! కనుక క్రీస్తు యొక్క జననము దైవత్వమునకు ఖచ్చితమైన ప్రత్యక్షతయై యున్నది. యేసు క్రీస్తులో జీవమున్నది. ఆ జీవమే మానవుని వెలిగించుచున్నది. ఈ వెలుగు ప్రకృతి సంబంధమైన వెలుగు కాదు గాని, దైవత్వము, నిత్యత్వము మరియు సత్యముతో కూడినది. నిజమైన వెలుగు ప్రతి మనిషిని వెలిగింపజేస్తుంది. "ఆయనలో జీవముండెను, ఆ జీవము మనుష్యులకు వెలుగై యుండెను. ఆ వెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది గాని చీకటి దాని గ్రహింపకుండెను. దేవుని యొద్దనుండి పంపబడిన ఒక మనుష్యుడు ఉండెను. అతని పేరు యోహాను. అతని మూలముగా అందరూ విశ్వసించునట్లు అతడు ఆ వెలుగును గూర్చి సాక్ష్యమిచ్చుటకు వచ్చెను. నిజమైన వెగులు ఉండెను. అది లోకములోనికి వచ్చుచు ప్రతి మనుష్యుని వెలిగించుచున్నది" (యోహాను 1:4-9)

యేసుక్రీస్తు ఈ లోకమునకు వెలుగైయుండుటకు జన్మించారు ఎందుకనగా "లోకమునకు నేను వెలుగైయున్నాను" అను మాట ఎవరూ ఎప్పుడూ ఎక్కడా వినని మాట, మానవాళిని అబ్బురపరిచే ఆ మాట ఆయన నోటనుండి మాత్రమే వెలువడింది. దానికి కారణం ఈ లోకం చీకటిమయమైనదని, ఇందులో నిజమైన వెలుగు లేదని, ఋజువు పరిచింది. ఆయనలో ఉన్న వెలుగు మానవ హృదయాలలోనున్న చీకటిని పారద్రోలింది. మానవుని పాపాన్ని బట్టబయలు చేసింది.

చీకటిలో ఉంచబడిన సత్యాన్ని వెలికితీసి చూపించింది. అయితే అది కాలము సంపూర్ణమైనపుడు "స్త్రీ సంతానముగా తండ్రియైన దేవుని యొద్దనుండి పంపబడిన వెలుగైయున్నది.

(ఇంకావుంది)

ఆహ్వానం

సత్యారాధన

ప్రతి ఆదివారం సాయంత్రం 5 గం॥లకు

అగాపే ఫుల్ గాస్పల్ చర్చ్

పెందుర్తి



వివరాలకు : పాస్టర్ బొరుస ఇశ్రాయేలు,

అగాపే ఫుల్ గాస్పల్ చర్చ్, బజాజ్ వరుణ్ మోటార్స్ భవనం వెనుక, పెందుర్తి

సెల్ : 9951353177

★ యెహోవా దృష్టి ప్రతి స్థలము మీద ఉండును



# మనం దైవజనులమే

## చాకిరేవు

- ఎడిటర్

★ సిద్ధుడైన ప్రతివాడును తన బోధకుని వలె ఉండును

## క్రైస్తవులైన ప్రతివారు క్రీస్తునందు దేవుని వలన అభిషేకించబడిన వారే!

(గత సంచిక తరువాయి...)

ధనవంతులు ఎల్లప్పుడు స్థిరంగా నెం1గా ఉండలేరు. ఒకనాడు ఒకరు, మరోనాడు మరొకరు ప్రపంచంలో ధనవంతులుగా నెం1గా చలామణి అవుతుంటారు. అదే దేవుని పనిలో ఉన్నట్లయితే వున్నవారందరు దేవుని దృష్టిలో సమానులే!

అది మరచిపోయి కొందరు నేను గొప్పంటే నేను గొప్ప అనుకుంటూ దేవుని సమయాన్ని వ్యర్థంగా తమ బ్రతుకులలో వినియోగించుకుంటున్నారు. తద్వారా దేవుని ఉగ్రతను సమకూర్చుకుంటున్నారేమో అనిపిస్తుంది. దేవుని పనిలో ఒకరు తక్కువ, ఒకరు ఎక్కువ వుండరు. అందరూ సమానులే దైవదృష్టిలో! ఆయన మన తండ్రి. తండ్రి దృష్టిలో ఏ బిడ్డయైనా ఒకటే! అలా బిడ్డలను చూడనివాడు తండ్రేకాడు. ఇందుకు సాదృశ్యంగా ప్రభువైన యేసుక్రీస్తు చెప్పిన ఉపమానానికి సంబంధించిన లేఖనం... మత్తయి సువార్త 20 అధ్యాయం 1-16 వచనాల వరకు గల భావాన్ని గ్రహించుకుందాం. యజమానునిగా వర్ణించబడిన తండ్రియైన దేవుడు గృహనిర్వాహకునిగా వర్ణించబడిన మన ప్రభువైన యేసుక్రీస్తుని ద్వారా మనందరకును ఇవ్వబోతున్న వరలోకాన్ని గూర్చి తెలియజేస్తుంది. దేవుని పనిలో ఎవరెప్పుడు ప్రవేశించినా కడకు అందరమును సమానంగానే చూడబడతామని లేఖనాలను బట్టి గుర్తెరగాలి. మొదట వచ్చి చివర వరకు పనిచేసినవారికి, మధ్యలో వచ్చి చివరివరకు పనిచేసినవారలకు, ముగింపు సమయాన వచ్చి చివరవరకు పనిచేసిన వారకు దేవుడు ఒకేలాగున చూస్తాడని, ఫలితం ఇస్తాడని గ్రహించుటే లేఖన సత్యం. ఈ లోకంలోనైతే బేధాలుండవచ్చు. వనులు ఇక్కడ మనేర్పరచుకొన్నవి గాబట్టి. మరి దేవుడు మనకిచ్చునదేమిటి? ఇంకేమిటి పరలోకమే కదా! పరలోకంలో అంతా సమానమే కదా. మొదటివానికి ఎక్కువ పరలోకం, మధ్యవానికి సగం, చివరివానికి కొంత పరలోకం చొప్పున ఎలా ఇస్తారు? ఎలా ఇవ్వగలరు? ఆలోచించండి! అందువల్ల దేవుడిచ్చు పరలోకంలో మనమంతా సమానులమే! సమాన వారసత్వం పొందిన వారమేనని గ్రహించుకొనుటే లేఖనసారం. అందువల్ల నేటి సేవకులెవరైనా తమ తమ గొప్పల కోసం వాదులాడక దేవుని గొప్పతనం లోకానికి ప్రకటించుటకు శ్రమించాలి. ఆ శ్రమలయందు ఆనందించాలి. మనం ఎవరి స్వార్థం కోసం వారు కోరితెచ్చుకున్న శ్రమలను దేవునికి ఆపాదించరాదు. దేవునికై ఆయన రాజ్యసువార్త వ్యాప్తికై మనకొచ్చే శ్రమలేవైనా దేవునిచే మనకు దయచేయబడబోతున్న పరలోక మహిమ ముందు ఎంత? పరలోక మహిమను మనం పొందుతున్నామనే ఆనందం మరెందరికో తెలియజేస్తూ వారికీ ఆ మహిమను పొందు అవకాశం కల్పించుటకు మనల్ని ఎన్నుకున్న దేవునికి నిరంతరం స్తోత్రములు అర్పించకుండా ఉండగలమా? ఉండలేము, దేవునికి స్తోత్రములు. సేవకులంటే విశ్వాసులను సక్రమంగా వాక్యంలో పెంచుతూ దేవుని మహిమను లోకానికి చాటువారు. అలాగున ప్రవర్తించని ఏ సేవకుడైనా బ్రతకడానికి సేవకుని అవతారమెత్తినవాడేనని మనం సులువుగా గ్రహించవచ్చునని సేవాభారం కలిగినవారెందరో సాక్ష్యమిస్తుంటారు. అట్టివారిని కేవలం తమ కడుపుకే దాసులుగా గుర్తించండని లేఖన పాండిత్యం గల విశ్వాసులే హెచ్చరిస్తూ చెప్తుంటారు. ధనాపేక్ష, కుటుంబాపేక్ష గలవారు వాటికై శ్రమిస్తూ తమకు ఎంత వున్ననూ ఏమీ లేనివారి వలె ధనవంతులైన క్రైస్తవ భక్తిపరులను బురిడీ కొట్టించి సంపాదిస్తుంటారని కూడా చెప్తుంటారు. వీరి మాటల గారడీలో నాలుగు ఇంగ్లీషుముక్కలు సేవలో పనికిమాలినవని పించుకొన్న కొన్ని పట్టాలు చూపుతూ తమ పబ్బం గడుపుకొంటారట! సేవలోకి వచ్చి 50,40,30,20 సంవత్సరాలైందని గొప్పగా చెప్పుకొనువారెందరో నేడు 'దేవుని'లో గుర్తింపులేకుండా జీవిస్తున్నారు. గొప్పవారిఇండ్లంట తిరుగుతూ తమ పబ్బం గడుపుకుంటున్నారేది బహిరంగ రహస్యమే! సేవలోకి వచ్చి ఎన్ని సంవత్సరాలైందని కాదు చూడవలసింది. దేవునిలో వారు ఎంతగా ఫలించారో లేదోయని చూడాలి. దేవుని కొరకు ఫలింపని ఏ చెట్టునైనా ఆయన నరికేయ్యమంటాడు జాగ్రత్తసుమా! యేసు మాటల్లో ఈ చెట్టు మొలిచి ఎన్నాళ్లయిందని అడుగలేదు. ఎంతగా ఫలించిందోయని చూశారు. ఫలించకపోతే నరికెయ్యుమన్నారు. ఆనాడు ఎవరో ఆయనను వేడారు. ఇంకా ఒక సంవత్సరం చూద్దామని. నేడు వీరికోసం అలా వేడుకొనువారుంటారా యన్నది అనుమానమే!

పైనున్న వివరణ లూకా సువార్త 13 అధ్యాయం 6-9 వచనాలలో చూస్తాం. అక్కడ దేవుడు చెట్టును గూర్చి ఎక్కువ సంవత్సరాల లెక్క చెప్పలేదు. కేవలం మూడు సంవత్సరాలే చెప్పారు. ఫలించక పోతే నరికెయ్యుమన్నారు. ప్రియమైన సేవకులూ మీరెన్ని సంవత్సరాలైంది సేవలోకొచ్చి? దేవుని కోసం ఎంతగా ఫలిస్తున్నారు? పెద్ద పెద్ద ధనవంతుల ఇండ్లంట తిరుగుతూ కాలక్షేపం చేయువారెందరో ఆంధ్రా అంతటా కనబడతారని లోకం కోడై కూస్తోంది. ఆ లిస్టులో మీరున్నారేమో జాగ్రత్తసుమండీ!

ఇంకావుంది

**బైబిల్ ప్రామాణికంగా సంచలనాత్మక వివరణ**

★ జ్ఞానము జ్ఞానమని దాని సంబంధులందరిని (పిల్లలందరిని) బట్టి తీర్పుపొందుననెను

✦ మనుష్యులు పరలోకానికి లేక నరకానికి వెళ్లుటకు తీర్పు ఎప్పుడు జరుగుతుంది ? ✦ఇప్పటివరకు చనిపోయినవారు ఎక్కడున్నారు ? ✦క్రీస్తులో చనిపోయినవారు ఎప్పుడు లేస్తారు ? ✦పాతాళానికి పోయినవారు ఎవరు ? ✦పాతాళంలో బోధలుంటాయా ? ✦పరలోకం/పరదైసులలో ఎవరున్నారు? ఎవరైనా అక్కడకు ఎలా వెళ్తారు? ఎప్పుడు వెళ్తారు ? ✦ చనిపోయినవారు మరలా కనబడతారా ? దెయ్యాలవుతారా ? ✦క్రీస్తు వచ్చునపుడు ఆయనతో వచ్చువారెవరు ? ✦ మత్తయి సువార్తలో రాజుకు కుడిఎడమ పక్కనున్న వారెవరు ? అక్కడ జరుగుతున్న తీర్పు యొక్క సంపూర్ణ వివరణ

ప్రతి వివరణ సంచలనమే... సంక్లిష్టమే... లేఖనానుకూలంగా ఉంటుంది. చదివినవారు మరెందరికో వివరించాలని మా కోరిక. మీ ప్రార్థనలే మేము లేఖనాలు వివరించుటకు బలమైన సాధనాలు. క్రైస్తవనాడు కొరకు ప్రార్థించండి.

## తెలుసుకుందాం!

### సైన్స్

- ❖ క్వాంటమ్ సిద్ధాంతాన్ని జర్మనీ శాస్త్రవేత్త మాక్సు ప్లాంక్ క్రీ॥శ॥1900లో కనిపెట్టాడు.
- ❖ 100 గ్రాముల సముద్ర జలంలో సుమారు సుమారు మూడున్నర గ్రాముల ఉప్పు ఉంటుంది.
- ❖ రక్తం పీల్చే ఆక్టోపస్ జంతువులు అత్యధికంగా ఫ్లోరిడా జలసంధిలో వున్నాయి.
- ❖ వెల్లుల్లి వాసనకు ఫ్లోరిన్ సమ్మేళనం కారణం
- ❖ నైట్రోజన్ పదార్థం పారామేగ్నటిక్ స్వభావాన్ని కలిగివుంటుంది
- ❖ మస్టర్డ్‌గ్యాస్ పదార్థాన్ని మొదటి ప్రపంచయుద్ధంలో రసాయన ఆయుధంగా ఉపయోగించారు.
- ❖ మోటర్ వాహనాల ఇంజన్‌లో నీరు గడ్డకుండా మీథైన్ ఆల్కహాల్ పదార్థాన్ని ఉపయోగిస్తారు.
- ❖ మీథైన్ ఆల్కహాల్ పానీయాన్ని సేవించడం వల్ల గుడ్డితనం వస్తుంది.
- ❖ తక్కువ పర్యావరణ కాలుష్యానికి కారణమయ్యే ఇంధనం కిరోసిన్
- ❖ ఎసిటైల్ సాలిసిటిక్ ఆమ్లాన్ని సాధారణంగా బాధానివారణిగా ఉపయోగిస్తారు.

### సిల్లిన్యూస్

- ❖ మొసళ్ళు వెనక్కి నడవలేవు
- ❖ అసలు పెళ్ళే చేసుకోని ఏకైక అమెరికా అధ్యక్షుడు జేమ్స్ బుచానన్.
- ❖ న్యూయార్క్‌లోని ఎంపైర్‌స్టేట్ బిల్డింగ్ పై భాగం నుంచి ఐదు రాష్ట్రాలు కనిపిస్తాయి. అవి న్యూజెర్సీ, పెన్సిల్వేనియా, మస్సాచుసెట్స్, కనెక్టికట్, న్యూయార్క్.
- ❖ ఒక ఎకరం మొక్కజొన్న తోటలో పండిన కండె (మక్కబుట్ట)లో సుమారు 7లక్షల 20వేల గింజలుంటాయి.
- ❖ అన్ని వర్ణాల కన్నా నీలివర్ణం దోమలను ఎక్కువగా ఆకర్షిస్తుంది.
- ❖ మోర పూర్తిగా పైకెత్తనిదే కోడిపుంజులు కూతపెట్టలేవు.
- ❖ కారణం లేకుండా ప్రతిక్షణం భయపడటాన్ని పానాఫోబియా అంటారు.
- ❖ మనిషికి ఒకరోజుకు అవసరమైన విటమిన్ 'సి' 170 గ్రాముల ఆరంజ్ జ్యూస్‌లో లభిస్తుంది.
- ❖ పదాలు నేర్చుకునే శక్తి వాటిని వాక్యాలుగా కూర్చే నేర్పు మగపిల్లల కన్నా ఆడపిల్లల్లో అధికం.
- ❖ సప్తమినాటి చంద్రుని కన్నా పున్నమి చంద్రుడు తొమ్మిది రెట్లు అధికంగా వెలుగును కురిపిస్తాడు.

## చందా మరియు ప్రకటనదారులకు క్రైస్తవనాడు నూతన సంవత్సర కానుక!

**ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాలయందు గల ప్రియులైన పాఠకులకు, ప్రకటనదారులకు...**

మీ ప్రాంతాలకు వచ్చి సంవత్సర, అర్ధసంవత్సర చందాలు మరియు వ్యాపార ప్రకటనలు తీసుకోవాలనే మాకుంటుంది. వీలును బట్టి మీ ప్రాంతాలకు వచ్చినప్పుడు మిమ్ములను కలుస్తాం. మీరెప్పుడైనా విశాఖ వస్తే ముందుగా ఫోన్‌చేసి కలవగలరు. మీ రాక మాకు ఎంతో ఆనందాన్నిస్తుందని మరువకండి. దూరప్రాంతాలందున్న వారు మీ చందా/ప్రకటన సొమ్మును ఎం.ఓ./ డి.డి./ చెక్/ రూపాన మాకు పంపాలని మనవి. పంపుతారు కదూ!

ఇప్పటికే పై విధంగా అనేకులు సహకరించుట ద్వారా సువార్త చేయువారిలో వారూ వున్నారని, మరెందరికో సాక్ష్యమిస్తూ, ఇంకొందరిని కూడా క్రైస్తవనాడు ఫ్యామిలీగా మారుస్తున్న వారి అభిమానానికి మా జోహార్లు. క్రైస్తవనాడును సువార్తా పత్రికగా భావించి ఘనపరుస్తున్నందుకు అందరికీ కృతజ్ఞతలు. మీ డబ్బుకు తగు రశీదు తప్పక పొందండి. వెంటనే క్రింద ఇవ్వబడిన నెంబర్లలో ఏదైనా ఒకదానికి ఫోన్‌చేసి నిర్థారించుకోండి. ఫోన్ చేయుటవల్ల మన సంతోషం పరిపూర్ణమవుతుందని గుర్తెరగండి! చందాదారులు ఏ కారణం వల్లనైనా పేపరు అందకపోతే మాకు తెలియజేయండి. వెంటనే పంపుతాం. అది మా బాధ్యతగా భావిస్తున్నాం.

**క్రైస్తవనాడు చందాదారులకు, ప్రకటనకర్తలకు ఇస్తున్న అపూర్వ అవకాశం**

మీ పెళ్లి/ పుట్టినరోజు వివరాలు మాకు తెలియజేయండి. మీ ఫోటోలతో సహా వివరాల్ని శుభాకాంక్షలతో పాటు ప్రచురిస్తాం **ఉచితంగా**. వివరాలతో పాటు మీ చందా/ప్రకటన రశీదు జెరాక్సు కాపీ జతచేయడం తప్పనిసరని గుర్తుంచుకోండి. రశీదు యొక్క జెరాక్సు కాపీ లేకుండా వచ్చినవి పరిగణింపబడవు. మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి.

సంవత్సర చందా : రూ. 200/-* అర్ధసంవత్సర చందా : రూ. 100/-*

పంపవలసిన చిరునామా
వై.కనకరాజు, ఎడిటర్, 17-108, సంజయ్‌గాంధీ కాలనీ, ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ఎదురుగా, హనుమంతువాక జంక్షన్, విశాఖపట్నం - 530 040

*Address : **Y. Kanakaraju,** Editor, 17-108, Sanjay Gandhi Colony, Opp. L.V. Prasad Eye Hospital, Hanumanthuwaka Jn., Visakha- 530 040 Cell : 9346960601, 9849134647, 9393121588, 9866113513*

* **ఉచితంగా** శుభాకాంక్షలు ప్రకటించుకునేవారికి పై రేట్లు వర్తిస్తాయి.




✶ దేవా వచ్చుతరమునకు నీ బాహుబలమును గూర్చియు, పుట్టబోవు వారందరికి నీ శౌర్యమును గూర్చియు నేను తెలియజెప్పునట్లు తలనెరసి వృద్ధుడనైయుండువరకు నన్ను విడువకుము

**పి. ఇమ్మానుయేల్, చీపురుపల్లి, విజయనగరం**

ప్రభువునందు సహోదరులు 'క్రైస్తవనాడు' ఎడిటర్ కనకరాజు గార్కి, 'క్రైస్తవనాడు' పేపరు మొదటి నుండి చదువుచున్నాను. ఇదివరకు బ్రదర్ సూర్యనారాయణ మాకు ఇచ్చేవారు. ఈ మధ్య పేపరు పోస్టులో మీరు పంపుతున్నందుకు కృతజ్ఞతలు. 'క్రైస్తవనాడు' పేపరులో 'దేవునిజ్ఞానం-మానవ విజ్ఞానం' శీర్షిక చదువుట ద్వారా మానవుని జ్ఞానం దేవుని జ్ఞానంలో అతి స్వల్పమని తెలుసుకుని ఆశర్యపోతున్నాం. నాలా ఎందరో అటువంటి ఆసక్తి కలిగినవారు ఉంటారు. అటువంటివారికే కాదు గానీ, దేవునిని మరెక్కువ తెలుసుకోగోరు వారందరికి 'క్రైస్తవనాడు' పేపర్లు అందాలని ప్రార్థిస్తున్నాము. నా ప్రార్థన ఫలించాలని నలుగురు సహోదరులకు కనీసం నేను పేపరును అందించాలని ఆశించాను. అందుకు దేవుడు జవాబుగా నాకొచ్చిన నాలుగు అడ్రసులు ఇదే ఉత్తరంలో మీకు పంపుచున్నాను. దయవుంచి వారికి అమూల్యమైన 'క్రైస్తవనాడు' పేపర్లు పంపాలని అభ్యర్థిస్తున్నాను. మాకొరకు ప్రార్థించండి. మీరు సువార్తా పరిచర్య నిమిత్తం మా ప్రాంతం వచ్చినపుడు మీ ముఖపరిచయం నాకుంది. ఈసారి వచ్చునపుడు తప్పక కలుస్తాను. మాకు బైబిలునందు కొన్ని సందేహాలున్నవి. మీరు తప్పక తీర్చగలరని భావిస్తూ అవియు ఇదే ఉత్తరంలో వ్రాశాను. తగు సమాధానం కొరకు వేచివుంటాము.

మా ప్రశ్న : ప్రభువు మూడు రాత్రింబగళ్లు అని, మత్తయి 12:41, మూడవ దినములన లేస్తానని, మత్త 16:21;, ఈ వచనాలు అన్నీ చూస్తే ప్రభువు చెప్పినట్లు కాక, మూడురాత్రులు, రెండు ఉదయాలే కనబడతాయి లెక్కలు. దీనికి సంబంధించిన వివరణ మీ ద్వారా మన 'క్రైస్తవనాడు'లో వస్తుందని ఆశిస్తున్నాను. మీ జవాబుకై ఎదురుచూస్తుంటాము.

**జవాబు : బ్రదర్ ఇమ్మానుయేలుకు, మీరు మొదటి నుండి 'క్రైస్తవనాడు' పేపర్లన్నీ చదువుచున్నారని తెలిసి నేను ఎంతో సంతోషించాను. అందుకు దేవునికి స్తోత్రములు. బ్రదర్ సూర్యనారాయణకు మాయందు గల ప్రేమాభిమానాలే మీరు 'క్రైస్తవనాడు' ఆయన ద్వారా పొందుటకు కారణం. పేపరు బహుగా విస్తరించాలని ఆయా ప్రాంతాల్లో ఆయన చేసిన కృషి ఎన్నదగినది. మీరును మాయందు అవ్యాజమైన ప్రేమను కనబరిచారు. మీ స్నేహితుల అడ్రసులు సేకరించి పంపారు ధన్యవాదాలు. ఒకరి అక్కర మరొకరికి అను ప్రభువు రాయించిన లేఖనం మనమీవిధంగా నెరవేర్చుకుంటున్నాం. వారికిని 'క్రైస్తవనాడు' పంపుతున్నాం. ఇక మీ ప్రశ్నలకు జవాబు వీలును బట్టి 'బైబిలుపై సందేహాలు-సమాధానాలు' అనే శీర్షికలో వస్తాయి. తప్పక చదివి తెలియని అనేకులకు తెలపండి. మీ మనసులో వచ్చిన సందేహాలను మాకు వ్రాయండి. మీలానే ఆంధ్రా అంతటి నుండి అనేక ప్రశ్నలు బైబిలుపై అడుగుచున్నారు.**

**వాటన్నింటికి సమాధానాలు సిద్ధపరచి పైన చెప్పిన శీర్షికలో ధారావాహికంగా ప్రచురిస్తాం. చదవండి! చదివించండి! అనేక ప్రశ్నలు సంధించండి. తగు జవాబులు పొందండి. తెలియని ఎందరికో తెలపండి. ఆలాగుననే మీకు తెలిసినవి కూడా మాకు వ్రాసి పంపండి. అదే శీర్షికలో ప్రచురిస్తాం. 'క్రైస్తవనాడు' ద్వారా ఇప్పటికే ఆంధ్రా అంతటా ఎందరో వాక్యాన్ని నేర్చుకుంటున్నామని సంతోషంగా తెలియజేస్తున్నారు. మీరు వారిలో ఒకరైనందుకు మా ఆనందం పరిపూర్ణమగుతుంది. ముందుముందురోజుల్లో అనేక ఆశ్చర్యకర, నిగూఢ మర్మాలు బైబిలు ప్రామాణికంగా వివరించబడతాయి. 'క్రైస్తవనాడు' కొరకు ప్రార్థించండి. బైబిలు ఎలా చదివి గ్రహించాలి. అను విషయాలన్నీ ఆగస్టు ద్వితీయార్థ సంచికయైన 'క్రైస్తవనాడు' వార్షికోత్సవ ప్రత్యేక సంచికలో ప్రచురించాం. ఆ సంచిక కలర్‌లో వచ్చింది. మీకు అందలేదని నాకన్పిస్తుంది. అది పంపుతున్నాను. ఆ శీర్షిక చదివి కొంత గ్రహించండి. సంపూర్ణ వివరణ తదుపరి సంచికల్లో ప్రకటిస్తాము. ఈసారి నేను మీ ప్రాంతానికి వచ్చునపుడు మీకు ఫోన్‌చేస్తాను వచ్చి కలవండి. ఉంటా మరి!**

✶సరిగా ప్రత్యుత్తరమిచ్చినవానికి దానివలన సంతోషము పుట్టును.

బ్రదర్ బి. ప్రభాకరరాజు, గాజువాక, విశాఖ

ప్రశ్న : ?

**జవాబు : బ్రదర్ ప్రభాకరరాజుకు మీరు పంపిన కవరు, అందున్న పుస్తకం ఒక నిర్మాణానికి సంబంధించిన బ్రోచర్, బైబిలు బుక్‌హౌస్, లైబ్రరి మరియు ప్రేయర్ హాలు అన్న కరపత్రం అందినవి. అవి మాకెందుకు పంపారో అర్థం కాలేదు. మీ ఉద్దేశం నాకైతే అవగాహన కాలేదు. కనీసం ఒక పేపరుపై అవి ఎందుకు పంపారో వ్రాసినా బాగుండు. మీ ఉద్దేశ్యం మాకు తెలియపరిస్తే మేము మరనేకులకు తెలియపరచు అవకాశముంటుంది. ఈ సంగతి ఎంతో అనుభవజ్ఞుల్లా కనబడుతున్న మీకు తెలియదంటే ఆశ్చర్యమే! నేను వ్రాసిన ఈ జవాబుకైనా మీరు స్పందించి మీ ఉద్దేశ్యాలు తెలియజేయాలని, చేస్తారని ఆశిస్తున్నాం. ఈ జవాబున్న పేపరు మీ అడ్రసుకు పంపుతాను. చదివి తగువిధంగా స్పందిస్తారని నమ్ముతున్నాం. మీ ఉత్తరానికై వేచి ఉంటాం.**

**నా ఉద్దేశ్యంలో మీకు మందిరనిర్మాణ అవుసరత కన్పిస్తుంది. మీ సామర్థ్యాన్ని మించి పని మొదలు పెట్టారేమోనని కూడా అన్పిస్తుంది. నిర్మించువారెవరైన తగులుబడి చూసుకోరాయని ప్రభువు చెప్పిన వాక్యం గుర్తుంచుకోవాలి. లేకపోతే నిర్మాణాల వల్ల శ్రమలే మిగుల్తాయి. ఏదైతేనేం సంపూర్తి వివరణ మీ ఉద్దేశ్యాల ప్రకారం పంపుతారని విశ్వసిస్తున్నాము.**

✶దుర్లభమైన సంగతి పరిశీలన చేయుట ఘనతకు కారణము.

**గమనిక : క్రైస్తవనాడుకు ఉత్తరాలు పంపేటప్పుడు మీ చిరునామా, ఉంటే ఫోన్‌నెంబరు ఖచ్చితంగా వ్రాయవలెను. రిజిష్టర్డ్ పోస్ట్ ఎట్టిపరిస్థితుల్లోనూ పంపవద్దు. మా సమయాన్ని వృథాచేయవద్దని మనవి.**


# యేసుక్రీస్తు ఆశీర్వాద పండుగలు

**2008 జనవరి 11,12,13 తేదీల్లో**
**ప్రతిరోజు సాయంత్రం 5.30 గం॥లకు**
**ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం, విశాఖపట్నం**

వాక్యోపదేశకులు
**బ్రదర్ అనిల్‌కుమార్ గారు**
అంతర్జాతీయ సువార్తికులు, హైదరాబాద్

ప్రేమతో ఆహ్వానించువారు :
**అనిల్ వరల్డ్ ఇవాంజలిజం ప్రతినిధులు**
వివరాలకు : 9246692077







# విశాఖ ప్రార్థన ఉత్సవములు

**2008 జనవరి24 నుండి 27 వరకు సాయంత్రం 5.30గం॥కు ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం, విశాఖపట్నం**

✯ప్రత్యేక ప్రార్థనలు చేయబడతాయి ✯ ప్రవేశం ఉచితం

వివరాలకు : *ప్రార్థన ఉత్సవముల కార్యాలయం, డోర్ నెం.9-16-13, సిబిఎం కాంపౌండ్, విశాఖపట్నం-3*
*సెల్ : 9949161367, 98481 55550, 0891-6632919*

ప్రసంగీకులు :
**డా॥ పాల్ దినకరన్**
**సహోదరి ఇవాంజెలిన్ పాల్ దినకరన్**



## ప్రెస్ అకాడమీ, మీడియా అకాడమీగా మార్పు

(మొదటి పేజీ తరువాయి...)


*ఇండియన్ జర్నలిస్టుల అసోసియేషన్ సెక్రటరీ జనరల్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్లస్థలాల విషయంలో సొసైటీగా ఏర్పడి కలెక్టర్ ద్వారా హైదరాబాద్‌కు పంపిస్తే తాము ఆ పనిని త్వరితంగా పరిష్కరించగలమని సూచించారు.*

*ఏ సమాచారాన్నయినా డిపిఆర్‌వో ఇవ్వకపోతే సమాచారచట్టం ద్వారా దానిని పొందాలని చెప్పారు. సభకు ఎ.మురళీకృష్ణ అధ్యక్షత వహించారు.*

## రూ.1600 కోట్లతో గ్రేటర్ బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి...)

*పలు ఆటంకాలు దురుకావడంతో ఆదాయం తగ్గి ప్రాజెక్టుల అమలు నత్తనడక నడుస్తోంది. విలీన ప్రాంతాల సమస్యల వలన ఆదాయం కన్నా ఖర్చు ఎక్కువవతుంది. ఖాళీస్థలాల పన్ను, ఆస్తిపన్ను పెంచేందుకు అధికారులు చేసిన ప్రయత్నాలకు పలు అభ్యంతరాలు ఎదురయ్యాయి. 1300 కోట్ల రూపాయలతో జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం ప్రాజెక్టుకు అనుమతి లభించినా, రాష్ట్ర విడుదల చేసిన నిధులకు కార్పొరేషన్ మ్యాచింగ్ గ్రాంటు విడుదల చేయలేకపోవడంతో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడేనన్న చందంగా తయారయింది.*



రాజకీయ ప్రవేశంపై నేను నిర్ణయం తీసుకొని స్వయంగా ప్రకటించే దాకా అభిమానుల్ని, శ్రేయోభిలాషుల్ని సహనంగా ఉండమన్న చిరంజీవి.

లోకోక్తులు : ❁ స్వర్గద్వారమైన సద్గుణాలని ఎప్పుడూ తడుతూనేవుండాలి
❁ స్త్రీలు పురుషుల్ని ఆరాధిస్తారు కానీ వారు తమ కోసం ఎప్పుడూ ఏదో ఒకటి చేయాలని కోరుకుంటారు - ఆస్కార్ వైల్డ్

**గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

# మినిస్ట్రీలు

## చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

ధారావాహికం-23

- ఎడిటర్

(గత సంచిక తరువాయి...)

లేఖనాన్ని చూపుతూ మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు. పరిచారము చేయుట కొరకు వచ్చాడని గుర్తుచేస్తారు. వీరు ధనంతో కూడిన సదుపాయాలతో ఆనందిస్తూ తమవద్ద వున్న పనివార్లను, చిరుకాపర్లను హీనంగా చూస్తూ ఆఖరుకు కాళ్లను కూడా పిసికించుకుంటున్నారని ఇది చాలా హేయమని చెప్తుంటారు. ఇటువంటి పనులు చేయుటకు నేడు లోకంలో అనేక రకాల వ్యాపార సంస్థ లున్నాయి. వాటని వాడుకోవాలే గాని చిరుపాస్టర్లను మభ్యపెట్టి, ఆశలు కల్పించి ఇలా చేయుట భావ్యం కాదని విన్నవిస్తుంటారు. చిరుకాపరులైతే వీరి హంగు ఆర్భాటాలను చూసి మైమరచి వీరినే తమ దైవాలుగా తలుస్తూ, వీరు చెప్పిందే నమ్ముతూ తమ బ్రతుకులను చిద్రం

**✶ మీరు క్రీస్తుతో కూడ లేపబడినవారయితే పైనున్నవాటినే వెదకుడి**

## లార్డ్ సర్వెంట్సా..? ల్యాండ్‌లార్డ్సా..?

చేసుకుంటున్నారని చెప్తుంటారు. వారు కూడా మరేమి చేయుటకు అవకాశం లేకే ఇక్కడ ఇలా హీనంగా బ్రతుకు వెళ్లదీస్తున్నామని అనేకచోట్ల తమ బాధను వెళ్లగ్రక్కుతుంటారు.

చిరుకాపర్లు, సువార్తికులనేకులు వీరి హంగులు చూసి తమకున్న చిరు ఉద్యోగాలను, పనులను సైతం విడిచి "వీరిసేవకు" వచ్చి చాలా తప్పుచేశామని వేదన చెందుతుంటారు. వీరిని చూసి కాకుండా ప్రభువు పిలుపును బట్టి నడిపింపునుబట్టి ఎవరైనా సేవకు రావాలని లేకుంటే తమలాంటి దుర్భర బ్రతుకులే వారికి దాపురిస్తాయని హితవు పలుకుతుంటారు.

పెద్ద పెద్ద మినిస్ట్రీల నాలుగుగోడల మధ్యకెళ్తే అనేకచోట్ల చిరుపాస్టర్ల, సేవకుల, పనివార్ల ఆక్రందనలే వినబడతాయని చెప్తుంటారు. కావాలంటే మీరు వెళ్లి పరీక్షించవచ్చని ఢంకా భజాయించి చెప్తుంటారు. బీదలు, కూలివార మొర దేవుడు వింటాడని, కూలిని బిగపట్టువాళ్లను శపిస్తాడని బోధించువారిలో వీరూ ఉంటారుగా. మరి వీరెరుగరా దేవుడు తమను శపిస్తాడని గుర్తుచేస్తుంటారు లేఖన పండితులు. ఆనాడు అపొస్తలులైనా, తరువాత వారైనా క్రీస్తును గూర్చి అనేక శ్రమలు పడినట్లు బైబిలు ప్రకటిస్తుంది. అందువల్లే ఆనాటి నుండి నేటివరకును, మరేనాటికైనా క్రీస్తు శిష్యులు ఘనపరచబడ వలసిందే. ఇది దేవుని ఆశీర్వాదం. ఆశీర్వాదం ఆనాటి నుండి రెండువేల సంవత్సరాలైనా నేటివరకు ఉంది. మరెన్నివేల ఏళ్లపాటు ఉంటుందో దేవునికెరుక. మరి వీళ్లు ఆశీర్వాదం అనుకునే ఆస్తులు ఎన్ని సంవత్సరాలుంటాయో వీరికే తెలియదు. ఒకవేళ వున్నా వీళ్లుండరు ఇది సత్యం. ఆయా ఆస్తులకై వీళ్ల తరాల్లోనే అనేక కొట్లాటలు జరుగుచున్నట్లు ఈ మధ్య తరచుగా వినబడుతోంది. అనేకుల పేర్లు వాళ్ల తరంతోనే గతించిపోవుటయు చూస్తున్నాం.

**✶కావున దేహమందున్నను, దేహమును విడిచినను ఆయన కిష్టులమై యుండవలెనని మిగుల ఆపేక్షించుచున్నాను.**

పై లేఖనాన్ని అపొస్తలులు మరియు ఆనాటి క్రీస్తు శిష్యులు ఎంత చక్కగా తమ బ్రతుకులలో నెరవేర్చుకొన్నారన్నది మనకి సుస్పష్టంగా కనబడుతుంది. అందుకే వారికి దేవుడంత మహిమ ఇచ్చారు. నేటివరకు మనం వారిని తలవని రోజుంటుందా, వారిని గూర్చి మాట్లాడని, వారి పేరు ఉచ్ఛరించని బోధ ఎవరైనా బోధించగలరా? మహిమపరచబడడమంటే అలాగుండాలి. ఆస్తులు మనకేం మహిమ తెస్తాయి- అనేక సార్లు అవస్థలు తప్ప. సొంతంగా వ్యాపారాలు, ఉద్యోగాలు చేసుకుంటూ తమ కొరకు కొనుక్కున్నారంటే ఆక్షేపం లేదు. అది మన హక్కు మన ఇష్టం. దాన్ని ఎవ్వరూ ప్రశ్నించలేరు. కానీ క్రీస్తుకొరకు ఉదారంగా ఇవ్వబడినది వీరికి ఆస్తిగా మారుట న్యాయమా? వీరి విలాసాలకు, హోదాలకు చిహ్నంగా ఉండుట సమంజసమా? క్రైస్తవులు ఆలోచించాలి. ప్రభువును మాత్రమే మన ఆస్తిగా భావించాలి. అదే గొప్ప భాగ్యమని ఎంచాలి. ఆ భాగ్యాన్ని అనేకులకు పంచాలి. ఇది విజ్ఞుల మాట.

(ఇంకావుంది)

**✶ నేను దేవునియందు నమ్మికయుంచియున్నాను. నేను భయపడను నరులు నన్నేమి చేయగలరు?**




మరనాత విశ్వాస సమాజము నిర్వహించు...

ఆధ్యాత్మిక మహోత్సవములు

జనవరి 17-20, 2008

ప్రతి సాయంత్రం 6 గం॥లకు బహిరంగ సభ

ఆర్.కె.బీచ్, విశాఖపట్నం

దైవదాసులు

శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారు

'మరనాత దర్శనం' టి.వి.ప్రసంగీకులు

లవ్ 'ఎన్' కేర్ మినిస్ట్రీస్ వారి

క్రిస్మస్

మరియు

నూతన సంవత్సర

శుభాకాంక్షలు



పోతినమల్లయ్యపాలెం, విశాఖపట్నం -40

పాస్టర్ పి.యేసుపాదం


## ఈ మెయిల్ లాటరీ మోసం - జర జాగ్రత్త!

ఈ మధ్యకాలంలో ఈమెయిల్ ద్వారా మీకు లాటరీ వచ్చిందంటూ తెలియజేయు ముఠాలు బయలుదేరినట్లు తెలుస్తుంది. సామాన్యులు వీటిబారిన పడి, మోసపోతున్నారనిపిస్తుంది. మెయిల్ సారాంశం- "మీకు లాటరీ వచ్చింది. ఆ సొమ్ము మొత్తాన్ని పంపాలంటే అయ్యే ఖర్చులు మీరు భరించాలి ! అందువల్ల కొంత(?) పంపండని వస్తుంది". దానికి ఆశపడి పంపితే మరలా మరలా అలాంటి మెసేజ్ వచ్చి మీ సొమ్మంతా తోడేస్తారు. తద్వారా మీరు అనవుసరంగా మోసపోతారు. జాగ్రత్త పడమని రిజర్వుబ్యాంకే ఈమధ్య కాలంలో సూచించింది. ఆవిధంగా లాటరీ సొమ్ముకోసం ఆకర్షితులై విదేశాలకు సొమ్ము పంపడం ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఫెమా ప్రకారం ఆమోదయోగ్యం కాదని రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలియజేసింది. ఈమెయిల్ వినియోగిస్తున్నవారు ఈ విషయంలో జాగ్రత్తపడాలి.



డా॥ఎం.ఎ.పాల్ ఆర్టికల్ ఇంగ్లీషులో క్రైస్తవనాడు మొదటి వార్షికోత్సవ సంచికలో వచ్చింది. దాని తెలుగు తర్జుమాను వారు మేమడిగిన వెంటనే ఇచ్చి సహకరించారు. "నాగరికతా? సౌవార్తీకరణా? ఏది దేశానికిప్పుడు అవసరం?" అను అంశం తెలుగులో మీ కోసం జనవరిలో...

### సమాచారం టూకీగా...

- ✦ చంద్రుడిపైకి రోబోను 2010లో పంపుతామన్న ఇస్రోఛైర్మన్ మాధవన్ నాయర్
- ✦ చిరంజీవి రాజకీయ ప్రవేశంపై సర్వేల్లో అనూహ్య మద్దతు.
- ✦ మార్చికల్లా మధ్యంతర ఎలక్షన్లు! రావచ్చేమో వైఎస్
- ✦ సోనియా 61వ పుట్టినరోజు. రజనీ 58వ పుట్టినరోజు జరుపుకున్నారు.
- ✦ గంగూలీ తొలిడబుల్ సెంచరీ 239 పాక్‌పై సాధించాడు.
- ✦ ఇండియా బిజినెస్ లీడర్స్ అవార్డ్స్ . 07'ను అందుకున్న రిలయన్స్ అధినేత ముఖేష్ అంబాని.


PRAYER FOR INDIA

ఇండియా కొరకు ప్రార్థన



8-1-2008 నుండి ప్రతి మంగళవారం

సాయంత్రం 7 గం॥ నుండి 9 గం॥ల వరకు,

విశాఖపట్నం, 104 ఏరియా, బాపూజీనగర్, డోర్‌నెం. 38-39-64


ప్రథమ ప్రసంగీకులు : రెవ. డా॥ఎం.ఎ.పాల్ గారు

RNI APTEL/2006/17980

✶ తెలివిగలవానికి వాని తెలివి జీవపు ఊట



# యు.పి.ఎఫ్.డబ్ల్యూ.ఎ. ఆధ్వర్యంలో విజయనగరం యేసుప్రేమాలయం చర్చి మొదటి వార్షికోత్సవము






క్రైస్తవనాడు ప్రతినిధి, విజయనగరం : క్రిందటేడాది బిషప్ డా॥కె.జాన్‌పీటర్ నిర్మించి ప్రతిష్టించిన యేసు ప్రేమాలయ వార్షికోత్సవ వేడుకలు 1-12-07న విజయనగరంలో ఘనంగా జరిగాయి. స్థానిక కాపరి అలజంగి రవికుమార్ విజయనగర యుపిఎఫ్ లీడరయిన వివేక్ ఆధ్వర్యంలో కార్యక్రమం చక్కగా జరిపించారు. ముఖ్య ప్రసంగీకునిగా బిషప్ డా॥కె.జాన్‌పీటర్ ప్రసంగం ఆద్యంతం ఆశీర్వాదకరంగా చెప్పారు. డా॥కె. జాన్‌పీటర్ తన ప్రసంగంలో ఎఫెసీ 2:16 వచనం చదివి వివరించారు. ఈ వచనం ద్వారా క్రైస్తవులమైన మనం మునుపు ఎటువంటివారమో అని దేవుడు మనకు గుర్తుచేస్తున్నారన్నారు. మనలో ఎందరో ఈ విషయం మరచిపోయుంటారు. అందువల్లనే దేవుడు మరల మనకు గుర్తుచేస్తున్నారు. 12వ వచనతో మనం దేవునికి దూరస్థులమని చెప్తూ క్రీస్తుద్వారా ఆయన రక్తంవలన ఇప్పుడు మనం దేవునికి సమీపస్థులమైనామని గుర్తుచేస్తున్నాడు దేవుడు అని వివరించారు. యేసు సంధిచేసినట్లు లోకంలో మరి ఎవరు సంధిచేయగలరు? అందువల్ల మనం ఇప్పుడు ఒక నూతన పురుషునిగా సృష్టింపబడినాము. యేసు మనందరిని దేవునితో సమాధాన పరచారు. కాబట్టి ఆయనను సమాధానకర్తయని పిలుస్తున్నారు. దేవుడు పాపాన్ని మాత్రమే ద్వేషించి పాపిని ప్రేమిస్తాడు. మనల్ని నూతన సృష్టిగా మలచుటకు లోకంలో సమాధాన సువార్త దేవుడు ప్రకటింపజేసారు. దేవుని మహిమ, మానవులయెడల ఆయనకున్న ప్రణాళిక యేసుక్రీస్తు ద్వారా లోకానికి తెలియబడింది. యేసుద్వారా మాత్రమే దేవునితో సహవాసం చేయగలం. ఒక్క ఆత్మయందే తండ్రియైన దేవుని సన్నిధికి చేరగలం. ఎపిసి 4:20 వచనం చూస్తే ఎంతో బాధకలుగుతుంది. ఎందుకంటే క్రీస్తువారమైన తరువాత కూడా మన కుటుంబాలలో అన్యజనుల వలే సంభాషిస్తున్నామేమో, మన ప్రవర్తనలు ఎలా ఉంటున్నాయో ఆలోచించుకోవాలి. క్రీస్తు మనల్ని నూతన పురుషునిగా చేసియున్నారు. ప్రతిదినం ప్రభువు మనకొరకు చేసిన కార్యాలు గుర్తుంచుకొని భయభక్తులతో జీవించాలని హితవు చెప్తూ ముగించారు. కార్యక్రమం ఆద్యంతం బాగా జరిగిందని కూడిన కాపర్లు చెప్పారు. వారి మాటల్లో చెప్పిన వివరణే మీరింతవరకు చదివారు.

## యలమంచిలి యుపిఎఫ్‌డబ్ల్యూఎ వారి క్రిస్‌మస్ వేడుకలు



క్రిస్మస్ వేడుకల్లో ప్రసంగిస్తున్న బిషప్ డా॥కె.జాన్‌పీటర్

బిషప్ డా॥కె.జాన్‌పీటర్ మరియు యుపిఎఫ్ ఆధ్వర్యంలో యలమంచిలిలో ఘనంగా జరిగాయి. స్థానిక కాపరి పీటర్ దంపతులు క్రిస్మస్ వేడుకలను ఆద్యంతం మహిమకరంగా జరిపారు. యుపిఎఫ్ వారందరూ హాజరయి వేడుకలు జరిపారు. యుపిఎఫ్ సహవాసి వి.స్టీవెన్ కార్యక్రమం మొదలుపెడ్తూ శ్లోకాలందున్న యేసుని ప్రకటించారు. హిందూ గ్రంథాలలో యేసును గూర్చి స్పష్టంగా ఉందని దానిని ఆయన వివరించారని కూడిన కాపర్లు చెప్తున్నారు. ఆ వెంటనే బిషప్ డా॥కె.జాన్‌పీటర్ మాట్లాడుతూ గ్రంథాలలో క్రీస్తు ఉన్నాడో లేదో మనకనవసరమని చెప్పారు. బైబిలునందున్న అనేక ఋజువులను చూపుతూ తన ప్రసంగాన్ని ఆద్యంతం ఆశీర్వాదకరంగా వివరించారు. క్రీస్తు పుట్టుకకు ముందు దేవుడు ఒక వంశాన్ని ఏర్పరచిన విధానాన్ని ఆశ్చర్యకరంగా విశదీకరించారు. దేవుడు ఎంతో జాగ్రత్తగా వంశావళిని నడిపిన విధానం పరిశోధించు వారికి ఆశ్చర్యం కలుగక మానదని చెప్పారు. ఆవిధంగా ఒక ప్రణాళిక ప్రకారం దేవుడు తన కుమారుడైన క్రీస్తును లోకానికి పంపారని చెప్పారు. నేటికిని అనేకులు క్రీస్తును బేబియని, పిల్లడని ఘనపరచుట బాధాకరమని చెప్పారు. ఆయనచేసిన కార్యాలు, రక్షణకొరకు ఆయన చేసిన కార్యాన్ని లోకానికి ప్రకటించవలసినవారు ఆయనను ఇంకా చిన్నపిల్లవానిగా చూచుట శోచనీయమన్నారు. పరిశుద్ధాత్మద్వారా యేసుక్రీస్తు జననంలో జరిగింది బైబిల్లో వ్రాయబడింది. అది చదివి గ్రహించాలి. పరిశుద్ధాత్మ కార్యాలు చేస్తాడు. వీధులలో కేకలువేయడు. మనం సువార్త ప్రకటించాలి. అంతేగాని యేసు బాలయేసని, నా బుజ్జిఅని, బేబీయని ప్రకటించుట కాదు. ఆయన మన రక్షకుడైన దేవుడు. ముద్దులాడుటకు బేబీ కాదు జాగ్రత్తసుమా! అంటూ ముగించారని కాపర్లు ఆనందంతో చెప్పారు. ప్రసంగం ఆద్యంతం వారికెంతో మేలుకరంగా ఉందని కూడా ప్రకటించారు. బిషప్ డా॥కె.జాన్‌పీటర్ ఇంకా మాట్లా డుతూ మనమెలా ఉంటున్నామో? ఏమిచేస్తున్నామో? అని అనుదినం చూసుకోవాలి. మనం క్రీస్తును అనేకులకు ప్రకటించాలి. మన జీవితాలలో క్రీస్తును అనేకులకు చూపువారిగా ఉండాలి. అపుడే మనం నిజమైన క్రిస్మస్ ఆరాధన జరుపుకున్నట్లు.



వేడుకలకు హాజరైన విశ్వాసులు మరియు కాపరులు

మనుష్యుల పారంపర్యాచారంగా యేసుని శిశువుగా ఆరాధించుట క్రిస్మస్ కాదని గ్రహించాలని హెచ్చరికా పూర్వకం గా హితవు పలికారని కాపర్లెందరో సాక్ష్యమిచ్చారు.

**డా॥ కె. జాన్‌పీటర్ ఆధ్వర్యంలో యుపిఎఫ్‌డబ్ల్యూఎ ద్వారా జరిగిన చాలా కార్యక్రమాల వివరాలు తెలియక పోవుటవలన వాటిని ప్రచురించ లేకపోతున్నాం.**
**- ఎడిటర్**

**బిషప్ డా॥కె.జాన్‌పీటర్ తదితరులపై కొన్ని దిన పత్రికలందును, కొన్ని టి.వి. చానళ్లలోను వచ్చిన వార్తలపై అనేకులు సందేహాలు వెలిబుచ్చి 'క్రైస్తవనాడు'ను సంప్రదించుట వలన ఈ విషయమై బైబిలు ప్రామాణికంగా సమగ్ర, సంపూర్ణ వివరణ ఇవ్వాలని సంకల్పించాం. 'క్రైస్తవనాడు' పాఠకులకు ప్రత్యేకం**

బైబిలు ప్రామాణికంగా ఇచ్చే వివరణ నూతన సంవత్సరంలో సంచలనమవబోతోందా...?

వివరాలకై మావంతు ప్రయత్నం మేము చేస్తున్నాం, సంపూర్ణంగా అందినవెంటనే ప్రచురించుటకు ప్రయత్నిస్తాం

## హృదయ పూర్వక కృతజ్ఞతలు

**'క్రైస్తవనాడు'ను మీ పత్రికగా భావించి 2007 సంవత్సరాంతమున బలపరచి, ఘనపరచుటకు ఉద్దేశించిన క్రైస్తవనాయకులకు కృతజ్ఞతలు. 'క్రైస్తవనాడు' పక్షపత్రికే గానీ, పక్షపాత పత్రిక కాదని మరొకమారు తెలియజేస్తున్నాం. సేవకులను ఘనపరచుచూ సేవలో పాలి భాగస్తులమైనట్లు భావిస్తాం. సేవలో దుష్టత్వాన్ని, దుర్బోధల్ని వాక్యమనే ఖడ్గంతో చీల్చిచెండాడుటలో క్రైస్తవనాడు ముందుంటుందనే మీ నమ్మకాన్ని కడవరకు కాపాడుకొనుటకు ప్రయత్నిస్తాం. ఈ మధ్యకాలంలో 'క్రైస్తవనాడు'కు తమ మినిస్ట్రీల వివరాలు ఇచ్చి బలపరుస్తామని భరోసా ఇచ్చిన హైదరాబాద్ క్రైస్తవ నాయకులు శ్యామ్‌పాల్ (ఎపిసిసి అధ్యక్షులు), జి.జాన్ మరియు సెబాస్టియన్ గార్లకు, విశాఖ క్రైస్తవనాయకులు ఎ.ఎం.జి. జయకుమార్‌రావు, రెవ. ఎం.ఎ.పాల్, పాస్టర్ పి.యేసుపాదం, సరోజిని దేవదాస్ దంపతులు, వై.రామమోహనరావు గార్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఇకపై 'క్రైస్తవనాడు' మన పత్రికని ఐక్యత కలిగి చాటుదాం.**

✧ఎవరి ఇష్టప్రకారం వారు చేయుసేవ- తగ్గిపోతూ ఆరిపోతుంది ✧దేవుని ఇష్టప్రకారం చేయుసేవ - దినదినం మనల్ని లోకానికి గొప్పగా ఎత్తి చూపుతుంది. ఇది క్రైస్తవనాడు మొదటి నుంచి అందరికీ చెబుతూ ఆచరిస్తున్న పంథా. మా కొరకు ప్రార్థించండి
-ఎడిటర్

✶ మూఢులకు వారి మూఢత్వమే శిక్ష

*Printed & Published and Edited, Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction,opp. L.V. prasad Eye Institute, Visakhapatnam - 530 040, Andhra Pradesh, Ph : 9346960601,9849134647. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20*